సీఎం రిలీఫ్ పండ్ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎం రిలీఫ్ పండ్ చెక్కును కనిగిరి ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ సీఎస్‌పురం మండలం పెదరాజుపాలెం గ్రామ పంచాయితీలోని తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన దనెంకుల చిన్నారావు శస్త్ర చికిత్స జరగ్గా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిన్నారావుకు చెక్కును ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పందిళ్ల నాగమణి యల్లయ్య, వైసీపీ నాయకులు చల్లా రాఘవులు, గోగుల బాలయ్య, మాలకొండయ్య, బొట్టు శ్రీను, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

వెలుగొండ ప్రాజెక్టు సొరంగం మార్గంలోకి నీరు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : నల్లమల అటవీ ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షాలకు, కొల్లం వాగు నుండి వర్షపు నీరు ప్రాజెక్ట్ సొరంగ మార్గాన గుండా నీరు ప్రవహించింది. దీంతో గురువారం ప్రాజెక్టు సొరంగం వద్ద అధికారులు నీటిని పైపులైన్ ద్వారా బయటికి పంపించే మార్గాలు చేస్తున్నారు. వాగు వద్ద నీరు ప్రవహించి, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ సొరంగం మార్గంలోకి నీరు రావడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో అక్కడి అధికారులు పైపుల ద్వారా నీటిని తోడి వేస్తున్నారు.

సాయిబాబా ఆలయంలో చోరీకి విఫలయత్నం

విశాలాంధ్ర - దొనకొండ: స్థానిక బ్రహ్మారావుపేటలోని సాయిబాబా ఆలయంలో బుధవారం రాత్రి చోరీకి విఫలయత్నం చేసిన సంఘటన చోటు చేసుకుంది. తెలిసిన సమాచారం మేరకు.. గుర్తు తెలియని వారు ఆలయం తాళాలు పగల కొట్టి లోనికి వెళ్ళి హుండీని తెరిచారు. అందులో ఏమి లేక పోవటంతో వెనుతిరిగి ఉంటారని, ఆలయంలో ఇతర వస్తువులు ఏమి పోలేదని సమాచారం. గడిచిన పది రోజుల్లో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

కంటి వెలుగు ద్వారా ఉచిత నేత్ర పరీక్షలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంల వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ద్వారా పుల్లలచెరువు మండలంలో దృష్టి లోపం సమస్యలు ఉన్నట్లు గుర్తించి 165 మందికి మొదటి విడతగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 50 మందికి ఉచితంగా గుంటూరు జిల్లాలో ఉన్న శంకర కంటి వైద్యశాలకు బస్సు ద్వారా హాస్పిటల్కు తరలించారు. పుల్లలచెరువు ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నాగార్జున గౌడ్ తెలిపారు. కంటి పరీక్షలు చేర్చుకోవాలనుకునేవారు డాక్టర్లను సంప్రదించాలని కోరారు.

నరసింహారెడ్డి వివాహ వేడుకల్లో ప్రముఖులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య కుమార్తె మౌనిక వివాహ వేడుకల్లో తెలుగుదేశం కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ నరసింహారెడ్డి, జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. గురువారం మండలంలోని రాళ్లపల్లి గ్రామానికి చెందిన మీనిగ కాశయ్య స్వర్గీయ మాజీ శాసనసభ్యులు ఇరిగిన తిరుపతి నాయుడు కాలం నుంచి రాజకీయాలలో ఉండటంతో పాటు ప్రస్తుతం తెలుగుదేశంలో మండల రైతు సంఘంలో నియోజకవర్గంలోని ప్రముఖులతో పరిచయాలు ఉండటంతో భారీ స్థాయిలో ప్రజలు నాయకులు హాజరై ఆయన కుమార్తెను ఆశీర్వదించి విందు అల్పాహారాలు అట్టహాసంగా ఏర్పాటు చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, నియోజకవర్గ టిడిపి నాయకులు శ్యామల కాశిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు, కనిగిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ షరీఫ్,తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, సాల్మన్ రాజ్, వెన్న రమణారెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి, శ్రేష్ట ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్, చందా బాలకాశిరెడ్డి, మొటాటి సుబ్బారెడ్డి,కొండు భాస్కర్ రెడ్డి,కేసరి రమణారెడ్డి, బత్తుల తిరుపతిరెడ్డి, బత్తుల నారాయణరెడ్డి, డీసీఎంఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు బీరం వెంకటేశ్వర్ రెడ్డి,రాజారత్నం, కొండు శ్రీనివాసులు, పోకల పుల్లారెడ్డి, బొప్పరాజు లక్ష్మీనారాయణ, గంజి రాజశేఖర్ రెడ్డి, శోభిరాల వేణుగోపాల్, కేలం చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

చిన్న రామయ్యకి నివాళులర్పించిన ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ముత్రాసుపల్లె గ్రామంలో ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్త గుమ్మళ్ల చిన్న రామయ్య దశదిన కర్మ కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.

యువతను మోసం చేసిన జగన్ ప్రభుత్వం

- నాలుగేళ్లుగా జాబ్ కేలండర్ ఇవ్వని వైసీపీ ప్రభుత్వం
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజి విమర్శ

విశాలాంధ్ర-ఒంగోలు : అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1న జ్యాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని నూకసాని అన్నారు. ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి చెప్పారన్న విషయాన్ని ఈ సం8నూకసాని గుర్తు చేశారు. %జ.వీ.×.జు% నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం డిసెంబర్ 2022 నాటికి 7.7 శాతానికి పెరిగిందన్నారు. టీడీపీ 5 ఏళ్ల పాలనలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని నాటి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డే అసెంబ్లీలో చెప్పారని నూకసాని అన్నారు. కానీ నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు? ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని నూకసాని డిమాండ్ చేశారు. కమీషన్ల కక్కుర్తితో మూడున్నరేళ్లలో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారని నూకసాని తీవ్ర స్థాయిలో విమర్శించారు. అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్ అమరావతిని నిర్వీర్యం చేశారని నూకసాని ఆవేదన వ్యక్తంచేశారు. టీడీపీ హయాంలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేల ఉద్యోగాలిచ్చాం. కానీ ప్రతి ఏటా మెగా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదని నూకసాని విమర్శించారు. ఐటి అభివృద్ధితో 34 వేల ఉద్యోగాలు, స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 64000 ఉద్యోగాలిచ్చాం. జగన్ ప్రభుత్వం ఐటి కంపెనీలు తరిమేసి, అక్రమ కేసులతో స్కిల్ డెవలప్ మెంట్ ని నిర్వీర్యం చేశారని నూకసాని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇస్తానన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులిచ్చారు, ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేశారని నూకసాని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ప్రతినెల 6 లక్షల మంది నిరుద్యోగ యువతకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి (ముఖ్యమంత్రి యువనేస్తం) ఇస్తే జగన్ దాన్ని రద్దు చేశారని అన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పోరేషన్ల యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారని నూకసాని విమర్శించారు. 25 మంది ఎంపీలనిస్తే కేంద్రం మెడలు వంచి సాధిస్తానన్న ప్రత్యేక హోదా ఏమైందని నూకసాని సూటిగా ప్రశ్నించారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో యువత గంజాయి, డ్రగ్స్ మద్యం వంటి వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాల్ని పాడు చేసుకుంటున్నారని నూకసాని ఆవేదన వ్యక్తంచేశారు. జగన్ పాలనలో గంజాయి అక్రమ రవాణాలో ఏపీ నెం.1 స్థానంలో ఉందని ఎన్సీబీనార్కోటిక్ కంట్రోల్ బ్యూరో నివేదిక చెబుతోందని, మరో వైపు 2021లో గంజాయి, మత్తు పదార్ధాలకు బానిసలై ఏపీలో 571 మంది యువతఆత్మహత్యకు పాల్పడ్డట్టు ఎన్సీఆర్బీ (నేషనల్ క్రైంబ్యూరో) నివేదిక చెబుతోందని, వీటన్నింటికి కారణం జగన్ ప్రభుత్వ అసమర్థ, చేతకాని పాలనే అని నూకసాని విమర్శించారు. జగన్ ఇకనైనా యువతను మోసం చేయటం మాని వెంటనే ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని నూకసాని బాలాజీ డిమాండ్ చేశారు.

'వెలిగొండ ప్రాజెక్ట్' సందర్శనకు రానున్న మంత్రి సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వర్షాల కారణంగా వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్లోకి నీరు చేరిన విషయం తెలుసుకొని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అధికారులతో మాట్లాడారు. పూర్తి వివరాలు తెలుసుకున్న మంత్రి పత్రిక ప్రకటన ద్వారా వివరాలు వెల్లడించారు. శ్రీశైలం ఎగువ భాగాన ఉన్న కొల్లం వాగు వద్ద భారీగా కురిసిన వర్షాల వల్ల వరద నీరు టన్నెల్లోకి చేరిందన్నారు. ఈ వర్షపు నీరు చేరికతో ప్రస్తుతం పనులు నిలిపివేయాల్సి వచ్చిందని తెలిపారు. తక్షణమే మోటార్లతో నీటిని బయటకు పంపేం దుకు చర్యలు చేపట్టి మూడు, నాలుగు రోజుల్లో తిరిగి పనులు ప్రారంభించాలని ఎట్టి పరిస్థితుల్లో పనుల్లో జాప్యం జరగ కూడదని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ప్రాజెక్ట్ వద్ద పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు రానున్నానని అధికారులతో సమీక్షించి పనులు ఆగకుండా చర్యలు తీసుకునేలా చేస్తానని మంత్రి తెలిపారు.

వివాహ వేడుకల్లో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం చినర్లపాడు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగు వెంకటేశ్వర్లు వారి కుమార్తె వివాహానికి గురువారం వైసీపీ నాయకులు హాజరై పెళ్లి కుమార్తెను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ముద్దపాడు ఎంపీటీసీ ములే నారాయణరెడ్డి, కనిగిరి మున్సిపాలిటీ వైసీపీ నాయకులు పందు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

– కొమ్మూరి కనకారావు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు అన్నారు. నాగులుప్పలపాడు మండలం ఉప్పు గుండూరు ఊర చెరువు మైదానంలో జెవైఎస్ మరియు రాజేష్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను గురువారం కొమ్మూరి కనకారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.కొద్దిసేపు క్రికెట్ ఆడి అలరించారు. క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. చదువుతోపాటు ప్రతి ఒక్కరూ క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడలతో దేశ ఖ్యాతిని చాటవచ్చన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. తొలిరోజు అనిల్ ఫ్రెండ్స్ ఓమ్మేవారం క్రిక్ ప్లేయర్స్ ఉప్పుగుండూరు, చిన్నంగారి పాలెం యూత్ చిన్నంగారి పాలెం అంబేద్కర్ యూత్ ఉప్పుగుండూరు, విజేత ఫ్రెండ్స్ నిడమానూరు తమ్మవరం యూత్ తమ్మవరం ,ఫ్రెండ్ సర్కిల్ ఇంకొల్లు ఎమ్మెస్ రెడ్డి యూత్ చిన్నగంజాం జట్ల మధ్య జరిగాయి కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ మద్దిసాని రాజేష్, తెలగతోటి పృథ్వి, గుణ, నల్లూరి రమేష్, గద్దె బలన్ రావు, మురికిపూడి ప్రకాశం, నిర్వాహకులు జి అశోక్ , ఏ వినోద్, జి శ్రీకాంత్, పి మహేష్, ఎం సాంసన్, ఆర్ సురేష్ పాల్గొన్నారు.

బాలుడి గొంతు ఆపరేషన్‌కు ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఒంగోలు : ఆడుకుంటూ ప్రమాదవశాత్తు మిద్దె మీద నుండి పడిన తన్నీరు రాఘవేంద్ర అనే విద్యార్థి గొంతు ఆపరేషన్‌కు సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఒంగోలు సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.ె ఒక్కల కష్టాన్ని నమ్ముకున్న ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలోని పేర్నమిట్ట గ్రామానికి చెందిన తన్నీరు ఆంజనేయులుకు పెద్ద కష్టమే వచ్చింది. ఆరవ తరగతి చదువుకుంటున్న రాఘవేంద్ర మిద్దె మీద ఆడుకుంటూ క్రింద పడటంతో స్వర పేటిక దగ్గర దెబ్బ తినడంతో ఆంజనేయులకు కష్టాలు మొదలయ్యాయ్.బిడ్డను తీసుకొని గొంతులో రంధ్రం ఏర్పడటంతో దాదాపు నాలుగు లక్షల రూపాయలు హాస్పిటల్లో ఖర్చు చేసిన, నయం కాకపోవడంతో బాబు ను చెన్నై తీసుకెళ్లాడు. చెన్నైలో మెరుగైన వైద్యం అందించేందుకు సుమారు లక్ష రూపాయలు ఖర్చవుతాయి అనడంతో తెలిసిన వారి సలహాతో ఒంగోలు సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాకుడు సర్దార్ భాషను కలవడంతో సర్దార్ భాష సాయానికి ముందుకు వచ్చాడు. ప్రవాస భారతీయుడు ఆర్ల అనుదీప్ రూ.30వేలు సహకరించేందుకు ముందుకు వచ్చి తనతండ్రి ఆర్ల శ్రీరామమూర్తి ద్వారా 30 వేల రూపాయలు చెక్కును బాధితుడి తండ్రి తన్నీరు ఆంజనేయులకు అందించారు. రాఘవేంద్ర ఆపరేషన్కు 30000 అందించిన ఆర్ల అనుదీప్ కు సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు మండవ సుబ్బారావు,ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్ భాష షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రజ్జబ్ బాషా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి సీఎస్‌పురం మండలం కోవిలం పాడు గ్రామానికి చెందిన షేక్ రజ్జబ్ బాషా పుట్టినరోజు వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కనిగిరి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోవిలంపాడులోని రజ్జబ్ బాషా నివాసంలో పుట్టినరోజు వేడుకలలో కేక్ కట్ చేసి ఉగ్రనరసింహారెడ్డి రజ్జబ్ బాషాకు తినిపించారు. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రజ్జబ్‌బాషా పుట్టినరోజు సందర్భంగా తాను జనని చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి రూ.25 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), కనిగిరి నియోజకవర్గం టీడీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ షరీఫ్, టీడీపీ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, పందీటి హరీష్, షేక్ రంతుల్లా, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, షేక్ నాయబ్‌రసూల్, పఠాన్ నాయబ్‌రసూల్, పసుపులేటి గురుక్రిష్ణ, బండారు వెంకటేశ్వర్లు, షేక్ ఖలీల్‌బాషా, పాలపర్తి నారాయణరావు, సూరి, పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భక్తి భావాలను పెంచడంతోపాటు సేవాభావం ఉండాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సువార్తికులు సమాజంలో ఆధ్యాత్మిక భక్తి భావాలను పెంచడంతో పాటు సేవ భావం కలిగి ఉండాలని పెద్ద దోర్నాల చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అడ్వైజర్ డిపి యేసయ్య అన్నారు. మండల క్రిస్టియన్ ఇవాంజలిస్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ యూనియన్ సమావేశం గౌరవ అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాస్ అధ్యక్షతన గురువారం పెద్ద దోర్నాలలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అడ్వైజర్ డిపి యేసయ్య మాట్లాడుతూ సువార్త ప్రకటించడం సువార్తకుని బాధ్యత అయిఉన్నది. అదే క్రమంలో సేవా భావము కలిగి సమాజంలోని దీనులను ఆర్తులను ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్రతి సువార్తికుడు సేవాభావముతో పని చేయాలన్నారు. పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడు తంగిరాల యాకోబు, సువార్తికుడు పాస్టర్ దర్శనం యోబు, డి. యోహాను, గౌతమ్ చిన్న ఎల్లయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు వ్యవసాయ నూతన కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ ఏఇ.జే భూరాజు అన్నారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో గురువారం ఆయన వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విద్యుత్తు అందించడంలో భాగంగా రైతుల నుండి దరఖాస్తులను కోరుతోంది. అర్హత గల రైతులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు చేసుకునే రైతులు బోరు వేసి ఉండాలి, సర్వే నెంబరు తెలియజేయాలి, వీఆర్వో ధ్రువకరించిన సర్టిఫికెట్ తీసుకురావాలి, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, సచివాలయంలో ఆన్లైన్ చేసిన జిరాక్స్ కాపీ, ఎస్టిమేట్ వేయించుకున్న కాఫీలు జత పరచాలని ఆయన తెలియజేశారు.

దివ్యాంగులకు రూ.6వేల పింఛను ఇవ్వాలి

- 17న కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల ధర్నా
- వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిన్నసుబ్బయ్య యాదవ్

విశాలాంధ్ర-ఒంగోలు : దివ్యాంగులకు రూ.6వేల పింఛను ఇవ్వాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అన్నెం చినసుబ్బయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఒక వైపు వితంతువులకు, వృద్ధులకు ఏడాదికి ఒకసారి పింఛను పెంచుతున్న జగన్ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా దివ్యాంగులకు మాత్రం పింఛను పెంచిన పాపాన పోలేదన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగునంగా పింఛను పెంచాలన్నారు. అలాగే రాష్ట్రంలో మోటార్ సైకిల్ కోసం అప్లై చేసిన ప్రతి దివ్యాంగునికి వాహనం ఇవ్వాలన్నారు. పాత పద్దతిలో వివాహం చేసుకున్న దివ్యాంగ దంపతులకు ప్రోత్సాహకం కింద రూ.1.50 లక్షలు ఇవ్వాలన్నారు. దంపతులు ఇద్దరు 10వ తరగతి పాస్ కావాలనే నియమాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాలలో ఇస్తున్న తీరుగా దివ్యాంగులకు 80శాతం రాయితీతో లోన్‌లు ఇవ్వాలన్నారు. ఈనెల 11లోపు దివ్యాంగుల డిమాండ్‌లను పరిష్కరించాలని లేనిపక్షంలో ఈనెల 11 నుండి రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లాలలో ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 17వ తేదీన ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగుల ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాకు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆనాల సురేష్, టి ఆనంద్ పాల్గొన్నారు.

ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-కనిగిరి : అర్హులైన లబ్ధిదారులు గొర్రెల మేకల సహకార సమాఖ్య ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం వైయస్సార్ భవన్‌లో కనిగిరి నియోజకవర్గంలోని జిల్లా కో-ఆపరేటివ్ సమైక్య సభ్యుల సమావేశంలో జరిగింది. ఎమ్మెల్యే బుర్ర రాష్ట్ర చైర్మన్ ప్రకాష్ రావు, ఏడీ డాక్టర్ వెంకట్రామిరెడ్డి, డాక్టర్ ఎన్ భరత్ తిరుపతి వెంకటేశ్వర స్వామి శేష వస్త్రంతో సన్మానించారు. గొర్రెల మేకల అభివృద్ధి సహకార సమాఖ్య రాష్ట్ర చైర్మన్ జి ప్రకాష్ రావు మాట్లాడుతూ ఈ సంస్థలో పది లక్షల నుంచి 50 లక్షల వరకు సబ్సిడీతో అనేక రుణ సౌకర్యాలు ఉన్నాయని వాటిని ఉపయోగించు కొని మీరు అందరూ ఆర్థికంగా అభివృద్ధి కావాలని అన్నారు. కనిగిరి లో ఉన్న గొర్రెల మందిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ గొర్రెల మండి నీ ఈ నెలలో అందరూ కలిసి ఉపయోగించుకోవాలని అన్నారు. సమాఖ్య ద్వారా రుణములు పొంది ఆర్థికంగా అభివృద్ధి కావాలని అవసరమైతే రాష్ట్ర చైర్మన్ ప్రకాష్ రావుతో ముఖ్యమంత్రిని కలిసి అన్ని విధాల ఋణ సౌకర్యం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుగు మురళీకృష్ణ,,రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ నారాయణ, దేవర వెంకటేశ్వర్లు, కమ్మినేతి వెంకటేశ్వర్లు, గంగరాజు, మాజీ చైర్మన్ చల్లా రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-కనిగిరి : వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం పట్టణంలోని తొమ్మిదవ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో వార్డులోని ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా సురక్షిత మంచి నీరు సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. వార్డులో వేసవిలో మంచినీటి సమస్య రాకుండా నీటి ఎద్దడి పై ఎప్పటికప్పుడు ప్రజలు యొక్క సమస్యలను గుర్తించి సమన్వయం చేస్తూ తగిన విధంగా అధికారులు పనిచేస్తున్నారన్నారు. వార్డులో శిథిలా వ్యవస్థలో ఉన్నటువంటి పైపులను తీసి వేసి శాస్వితంగా నూతన పైపు లైనులు ఏర్పాటు చేసి పంపుల నిర్వహణ లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు సమస్యలను తీర్చాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం శానిటరీ సెక్రటరీ నాగ లక్ష్మి వైసీపీ నాయకులు తిరుపతయ్య, నాగూర్ బీ, భారతి, సచివాలయం సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలించిన పంచాయతీరాజ్ అధికారి నారాయణరెడ్డి

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరు లోని డంపింగ్ యార్డును గురువారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి జీవి నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరు పంచాయతీ సిబ్బందికి పొడి చెత్త తడి చెత్త వాటి ఉపయోగాలు గురించి, వాడే విధానం గురించి తెలియజేశారు. వేరువేరుగా స్వీకరించి డంపింగ్ యార్డ్‌లో ఎరువు తయారి ఎలా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగదీష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం షెడ్‌లను పరిశీలించారు. స్వపక్ నందు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ గురించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

ఉచిత వేసవి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని ఆరు నుంచి పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు కనిగిరి గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని గ్రంథ పాలకుడు షేక్ అహ్మద్ షరీఫ్ గురువారం తెలిపారు. ఈ శిక్షణ తరగతులు మే 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు జరుగుతాయని, శిక్షణ శిబిరంలో విద్యార్థిని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, పుస్తక పఠనం మరియు కథలు, కథనాలు, సృజనాత్మక కృత్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొనేటువంటి విద్యార్థిని విద్యార్థులు 8వ తేదీలోపు తమ పేర్లను శాఖా గ్రంథాలయం కనిగిరిలో నమోదు చేసు కోవాల్సిందిగా కోరారు. పేరు నమోదు కొరకు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి జయంతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలలోని స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గురువారం లక్ష్మీ నరసింహ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయ పూజారి కొండవీటి సుదర్శన చార్యులు సాయిలు, స్వామివారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి అలంకరణ, పూజలు, నిర్వహించి, స్వామివారికి అలంకరణ నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాయా కర్పూరం సమర్పించారు.

నడిరోడ్డులో నిలిచిపోయిన లారీ

- వాహనదారుల ఇబ్బందులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలో నడిరోడ్డుపై ఓ లారీ నిలిచిపోయింది. రోడ్డుపై వెళ్తున్న లారీ నుండి అకస్మాత్తుగా టైరు విడిపోవడంతో లారీ నడిరోడ్డుపై నిలిచిపోయింది. దీంతో అమరావతి కడప రాష్ట్రీయ రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఒక్కొక్కసారి ఈ ప్రాంతంలో ట్రాఫిక్ అధిక సంఖ్యలో నిలిచిపోతుంది. సంబంధిత అధికారులు పట్టించుకోని సాధ్యమైనంత త్వరలో లారీని నడిరోడ్డు పై నుంచి తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని కోరుతున్నారు.

వివాహ వేడుకల్లో 'ముత్తుముల'

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని వర్ధనపల్లె గ్రామంలో కొంకాల ఓబయ్య శ్రీమతి రవణమ్మ కుమారుడు ఓబులపతి నాయుడు మరియు సిరివేణిల వివాహా కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం తురిమెళ్ళ గ్రామంలో గుడిపాటి శ్రీనివాసులు శ్రీమతి కామేశ్వరి కుమారుడు వివాహానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను సాయికృష్ణ మరియు రోషిణిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కొమరోలు : రోజుకు పలుమార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. కరెంటు ఎందుకు పోతుందో, కరెంటు ఎప్పుడు వస్తుందో ప్రజలకు అర్థం కాని పరిస్థితి. చిన్న గాలి వస్తే కరెంటు పోతుంది. చిన్న వాన వస్తే కరెంటు పోతుంది. సమయం సందర్భం లేకుండా కరెంటు పోతూ ఉండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి. వేసవికాలం వచ్చిందంటే సమస్య మరింత ఎక్కువగా ఉంటుందని అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా కరెంటు పోతు వస్తూ ఉండగా ఇటీవల ఇళ్లల్లోని ఎలక్ట్రానిక్ పరికరాలు చాలా వరకు కాలిపోయాయని ప్రజలు అంటున్నారు. మరి సంబంధిత అధికారులు ఇప్పటికైనా ఇలా కరెంటు పోతూ వస్తూ ఉన్న సమస్యను పరిష్కరించాలని ప్రజలు అంటున్నారు.

ఎపీపీగా బాధ్యతలు స్వీకరించిన బాలు నాయక్

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం 6వ అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాత్లావత్ బాలు నాయక్ గురువారం కోర్టులో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎపిపి నాయక్‌కు బార్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ భూపని కాశయ్య, అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు ఎపిపి దొండపాటి గాంధిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అశోక్ నాయక్ లతో పాటు పలువురు న్యాయవాదులు, పోలీసు సిబ్బంది బొకే అందజేసి అభినందించారు.

నేటి నుంచి సీతారాముల కళ్యాణ మహోత్సవాలు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని మీర్జా పేట గ్రామంలో నేటి నుండి 10వ తేదీ వరకు సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఐదవ తేదీన స్వామి వారి కళ్యాణం, ఆరవ తేదీన హనుమంత వాహనం, ఏడవ తేదీన స్వాములవారికి మంగళహారతి, తీర్థప్రసాద కార్యక్రమాలు, ఎనిమిదో తేదీన పూజా కార్యక్రమాలు, 9వ తేదీన రథోత్సవ కార్యక్రమం, పదవ తేదీన వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాగర్‌నీటి పైపులైన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని 22 బ్లాక్‌లో కమల హ్యాపీ హెూమ్స్‌లో రూ.47 లక్షల వ్యయంతో నిర్మించిన సాగర్ వాటర్ పైపులైను, రూ 22 లక్షల నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నీటి ఎద్దడి సమస్య శాశ్వితంగా పరిష్కారం పూర్తియిందని అన్నారు. పట్టణానికి సాగర్ జలాలు అందించిన గతంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిది కాగా, మిగిలిపోయిన 10 వార్డులో రూ 5 కోట్లు కేటాయించి నీటి సమస్యను పూర్తిగా తీర్చిన ఘనత ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దే నని అన్నారు. అంతేగాకుండా ముఖ్యమంత్రి వైఎస్ పశ్చిమ ప్రకాశంపై ప్రత్యేక దృష్టి సారించారని, అందులో భాగంగానే మార్కాపురం నియోజకవర్గంలో మెడికల్ కాలేజీని మంజూరు చేశారని గుర్తు చేశారు. అట్టడుగు వర్గాలకు పార్టీలకు, కులాలకు,మతాలకు రహితంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నా ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కె దక్కుతుందని అన్నారు. అందుకు ఉదాహరణ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే కెపి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ యమ్.షంషీర్ అలీభేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, పట్టణ వైసిపి అధ్యక్షులు, వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, శ్రీలక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పెనుగొండ కేశవరావు, మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్, వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు కె. రామలక్ష్ము, బుస్సేటి నాగేశ్వరరావు, కె. నాగేష్, డి.హర్షిత బాబీ, పార్టీ నాయకులు. యమ్ .ఉత్తమ్ కుమార్, రంగయ్య పాల్గొన్నారు.

నిరూపిస్తే రాజకీయ జీవితానికి స్వస్తి

విశాలాంధ్ర-ఒంగోలు : సోషల్ మీడియాలో తనపై పంచ్ ప్రభాకర్ చేస్తున్న ఆరోపణలు నిరూపిస్తే తన రాజకీయ జీవితానికి స్వస్తి పలుకుతానని ఒంగోలు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు అన్నారు. స్థానిక రాజీవ్ నగర్‌లోని తన కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మావరావు మాట్లాడుతూ నిరాధారంగా తనపై భూఆక్రమణలు చేశానని, తనకు చదువు రాదని, తాను స్వార్థపడునని అంటూనే ఈ విషయాలలోకి మాజీమంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డిని కూడా లాగటం దుర్మార్గమన్నారు. ఎక్కడో అమెరికాలో కూర్చుని సోషల్ మీడియా ద్వారా అసత్యాలు ప్రచారం చేయటం దుర్మార్గమన్నారు. తనాట మొదట 1995 నుండి 2000 సంవత్సరం వరక ది ఒంగోలు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు డైరెక్టర్‌గాను, 2001 నుండి 2010 వరకు కౌన్సిలర్‌గాను, కార్పోరేషన్‌గా అప్‌గ్రేడ్ అయినప్పటి నుండి 34వ వార్డుకు కార్పోరేటర్‌గా ఎన్నిక కాబడి అన్ని రకాలుగా ప్రజలకు సేవలందిస్తున్నానన్నారు. తన 28 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నాయకుడిగా ఎదిగానన్నారు. భూ ఆక్రమణల విషయంలో అక్రమాలను అడ్డుకోవటంతో పాటుగా బాధితులకు అండగా ఉన్నానన్నారు. అదీ తనకు పూర్తిగా అవగాహన ఉన్న రాజీవ్ నగర్ ప్రాంతంలోని భూముల విషయంలోనే అన్నారు.కలెక్టర్ వెంటనే స్పందించి తనపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలన్నారు. అలాగే తనపై సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్న పంచ్ ప్రభాకర్, బి చెన్నయ్య లపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

రెడ్ డ్రాప్ ఫౌండేషన్ సంజీవని వాహనాన్ని ప్రారంభించిన మారం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని జవహర్ నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ నందు రెడ్ డ్రాప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ సంజీవని వాహనాన్ని మద్దిపాడు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి జెండా ఊపి గురువారం ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.జవహర్, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదిరి నారాయణ రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి మారం వెంకారెడ్డి మాట్లాడుతూ బ్లడ్ సంజీవని నామకరణం చేసిన ఈ వాహనం ద్వారా రక్తదాతలను రక్తం అవసరం ఉన్న వారి ప్రదేశాలకు ఆర్.డి.ఎఫ్ ఆధ్వర్యంలో తీసుకువచ్చేందుకు వాహనాన్ని ఏర్పాటు చేయడం చాలా మంచి ఆలోచన అని దీని ద్వారా రక్తం అవసరం ఉన్నవారికి త్వరగా రక్తాన్ని అందించగలరని, తద్వారా ప్రాణాలు నిలుపుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని ముఖ్యంగా రక్తం ఇచ్చే దాతలకు రవాణా ఇబ్బందులు ఉండవని అన్నారు. డాక్టర్ జవహర్ మాట్లాడుతూ దాతల సహకారంతో ఏర్పాటుచేసిన ఈ వాహనం దూర ప్రాంతాలలో ఉన్న వారికి అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వాహనాన్ని అందుబాటులోకి తేవడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బదిరి నారాయణ, స్థానిక మున్సిపల్ వార్డు కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ షైక్ భాష, బిసి నాయకులు డాక్టర్ చింతగింజల అశోక్, ప్రకాశం, యస్.టి.యు ఏపీ చీమకుర్తి మండలం అధ్యక్షులు వేమా శేషు, చింతలపాలెం బాబు, శ్రీ లక్ష్మీ నరసింహ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాశమ్మ,దిశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దరి మడుగు నాగరాజు, చీమకుర్తి గెలాక్సీ హాకీ వ్యవస్థాపకులు వెంకటరావు, సాయి (చిన్ని), చిన్న పొలయ్య, హరీష్ పాల్గొన్నారు.

పొదుపు సంఘాల మహిళలకు శిక్షణ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్ఆర్ క్రాంతి పథం, మండల మహిళ సుమాఖ్య ఏపియం నూనె వెంకటయ్య ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు సంబంధించి లోకోస్ మొబైల్ యాప్ పై మండలంలోని అన్ని గ్రామ సంఘాల వివోఎలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అనేక యాప్‌లలో ఉన్న మహిళ సంఘాల డేటా ఇకనుండి దేశవ్యాప్తంగా ఒకే యాప్ లోకోస్ యాప్‌లో సంఘ సభ్యుల లావాదేవీలు తదితర వివరాలు ఈ యాప్‌లో చూడటానికి వీలుగా ఉంటుందన్నారు. మండలంలోని మొత్తం 1325 స్వయం సహాయక సంఘాల డేటాను వారి యొక్క వివరాలను సభ్యు రాలు, గ్రూపు వారిగా ఈ యాప్‌లో నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ట్రైనర్లు సీసీ రంగ నాయకులు, రవి కిరణ్, చార్లెస్, పాలుగోని శిక్షణ ఇచ్చారు.

ఘనంగా ఎంఎస్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర టీడీపీ ఎస్.సి.సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు జన్మదినం సందర్భంగా కేకు కట్ చేయడం జరిగినది. నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు నాపూరి కుమార్, కాసుమర్తి హగ్గాయిరాజు, చుండి శ్యాము, కొఠారి నాగేశ్వరావు,ఎద్దు శశికాంత్ భూషణ్, రావుల పద్మజ, నల్లమోతు గంగాధర్, టి అనంతమ్మ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, పెద్దిశెట్టి వరలక్ష్మి, బండారు మదన్, కాకర్ల ఈశ్వర్, మండవ లావణ్య,డొక్కా శ్రీను, పసుమర్తి అంకరాజు, ఆంబోతు నారాయణ, కనుమూరి సుబ్బారావు ఉన్నారు.

కరువు లేని మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

విశాలాంధ్ర-మద్రిపూడి : మద్రిపూడి మండలాన్ని శాశ్విత కరువు నివారణ మండలంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎంపీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. మండల సర్వసభ్య సమావేశంలో తొలిత పొదిలి చిన్న చెరువు నుంచి మద్రిపూడి చెరువు గుళ్ళ సముద్రానికి తాగునీరు, సాగునీరు అనుమతి ఇచ్చిన నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి వై జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి తొలుత క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. మీరు అందించడం వల్ల మండలం లోని 10 గ్రామాలకు పైగా శాశ్వత కరువు నివారణ సాధ్యపతంతో పాటు త్రాగునీటి సమస్య కూడా తీరుతుందని, జల పెరుగుతుందన్నారు. జలజీవన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భీమవరం గ్రామంలో వేధిస్తుందని, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మండలంలో జనన మరణ తేదీలను నమోదు చేయాల్సిన బాధ్యత పంచాయతీ అధికారుల్లో పై ఉందని ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి జగదీశ్వరరావు, ఎంపీడీవో ఎస్ కె కాసిం పీరా, పశువైద్య శాఖ అధికారి శ్రావణి, సర్పంచ్, కదిరి భాస్కరరావు ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పత్తిలో మెగ్నీషియం లోప నివారణతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-తాళ్లూరు : వేసవి సమయంలో వేసిన ప్రత్తి పంటలో మెగ్నీషియం లోపం అత్యధికంగా కనిపిస్తూ ఉందని దీని నివారణ చేపట్టడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం ఆయన లక్కవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా లక్కవరం రైతు భరోసా కేంద్ర పరిధిలో 1000 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్తి పంటను సాగు చేస్తున్నట్లు ఆయన గుర్తించి ప్రత్తి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వేసవిలో వేసిన ప్రత్తి 2-3 నెలల పంటగా ఉన్నట్లు ఆయన గుర్తించి మెగ్నీషియం లోపం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. అకాల వర్షాలు, అధిక ఉష్ణోగ్రతల వల్ల వాతావరణం లో వచ్చిన మార్పులకు అనుగుణంగా ప్రత్తి పంటలో పోషక లోపాలు కనిపిస్తున్నాయని మెగ్నీషియం లోపం వల్ల ముదురు ఆకులు చివరల నుండి మధ్యభాగం వరకు పసుపు రంగుగా మారి లోపం అధికం కావడంతో అవి ఎర్రబడి చివరకు ఎండిపోయి రాలిపోయే అవకాశం ఉందని దీనివల్ల దిగుబడులు కూడా తగ్గుతాయని ఆయన తెలిపారు. లోప నివారణ కొరకు రైతులు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని, పంట 45 రోజులకు ఒకసారి, 75 రోజులకు మరోసారి పిచికారి చేసినట్లయితే ఫలితం ఉంటుందని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వీరాంజనేయులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చిన్నారుల పట్ల అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి తగదు

విశాలాంధ్ర-టంగుటూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి టంగుటూరు మండల పరిధిలోని పలు అంగన్వాడి కేంద్రాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ఆలకూరపాడు 1,2 పుల్లారెడ్డిపాలెం 1 టంగుటూరు పట్టణములో అంబేద్కర్ నగర్ 3, అరుంధతి నగర్ 1, వాణీ నగర్ 1,2 మరియు బి.సి కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను నిశితంగా పరిశీలించారు. అన్ని కేంద్రాల్లో మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందడం లేదని,పిల్లలకు కనీస వసతులు ఆవాసం ఉండే ఇళ్లల్లో అంగన్వాడి కేంద్రాలను నడుపుతున్నారని, పిల్లలకు ఆహారం అందించే రికార్డులు కూడా సక్రమంగా లేవన్నారు. అదే విధంగా టంగుటూరు పట్టణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రముల చుట్టూ పందులు సంచరిస్తున్నాయని గుర్తించి ఆమె వెంటనే సంబంధిత పంచాయతీ కార్యదర్శికి పరిసరాలు శుభ్రం చేయించమని ఆదేశాలిచ్చారు. ఆలకూరపాడు 1,2 అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు గుడ్లు వండడం లేదని, అరుంధతి నగర్‌లోని అంగన్వాడి సెంటర్‌లో భోజనం వండలేదని, అంబేద్కర్ నగర్ సెంటర్‌లో మెనూ ప్రకారం సాంబారు బదులు ఆకుకూర వండారని, అదేమని ప్రశ్నిస్తే కందిపప్పు లేదన్నారు. చిన్నారుల విద్యా బోధనకు ఉపయుక్తమైన పి.పి.1,2 పుస్తకాలు ఏ పిల్లవాని దగ్గర అందుబాటులో లేకపోగా కనీసం మంచినీటి వసతితో పాటు టాయిలెట్స్ సదుపాయాలు కూడా లేవని గుర్తించిన ఆమె మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడంలో అంగన్వాడి కార్యకర్తలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే కేంద్రాలను ఎందుకు పర్యవేక్షణ చేయడం లేదని సి.డి.పి.ఓ, సూపర్వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫ్రీ ప్రైమరీ విద్యను బలోపేతం చేయుటకు నిధులు కేటాయిస్తున్నారని సహకరించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సైదాబీ, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లుతో పాటుగా మహిళా పోలీసులు ప్రత్యూష, తనుశ్రీ, సురేఖ పాల్గొన్నారు.

జగనన్నే మా నమ్మకం..భవిష్యత్తు

ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర -పీసీపల్లి : పెదచెర్లోపల్లి మండలం తల కొండపాడు గ్రామ సచివాలయం పరిధిలో రెండవ రోజైన గురువారం తల కొండపాడు యస్సీ కాలనీ, పాలేటిపల్లి, చిలుకూరు వారిపల్లి గ్రామాలతో గడపగడపకు మన ప్రభుత్వం జగనన్న నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని ఆయా గ్రామాలలో ప్రజలతో మమేకమవుతూ వాళ్ళ సమస్యలను తెలుసు కొంటూ తనదైన శైలిలో ముందుకు సాగారు. అనంతరం జగనన్నే మా నమ్మకం భవిష్యత్తు స్టిక్కర్లను ఇంటింటికీ అతికించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి తడిసి ముద్దయిన మిరప కాయలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అంది స్తామని అన్నారు. మండల ఎంపీపీ అత్యాల జఘన్య వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శనం ఎంపీటీసీలు భూమిరెడ్డి కొండారెడ్డి, నెలకుర్తి బ్రహ్మయ్య మండల నాయకులు పరుచూరి రమేష్ చెన్నారెడ్డి ఓంకారం, మీనిగ రవణయ్య శ్రీకాంత్ వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి దేవదాసు ఉన్నారు.

'జన సేన' ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని తాడివారిపల్లి గ్రామంలో వేసవి కాలంలో ప్రజల సౌకర్యం దాహార్తిని తీర్చేందుకు టీవీ పల్లి జనసేన పార్టీ యూత్ నాయకులు ఆధ్వర్యంలో చలివేంద్రమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఘాట్ ప్రాంతంలో ప్రయాణించే బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు. అందులో భాగంగానే ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మరి కొందరు వక్తలు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రారంభించిన వారికీ ప్రజల మన్ననలు తప్పని అన్నారు. అనంతరం మొదటిరోజు మజ్జిగ పంపిణీ చేశారు.

రాష్ట్ర యువత భవిష్యత్ నిర్వీర్యం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రాన్ని గంజాయి హబ్‌గా మార్చి యువత భవిష్యత్ నిర్వీర్యం చేశారని జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్యపాన నిషేధమని చెప్పి... అధికారంలోకి రాగానే జగన్ సొంత బ్రాండ్లను ప్రజలకు అమ్మి డబ్బును దోచుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్యాల విషయంలో సెంట్రల్ నివేదిక ప్రకారం మొదటి స్థానంలో ఉండటం చూస్తే ఆవేదన కలుగుతుందన్నారు. రాష్ట్రంలో పథకాలు పెంచుకుంటూ పోతున్నాము అని చెప్పే ముఖ్యమంత్రి జగన్ గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగాన్ని పెంచుకుంటూ పోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీలు అక్రమాలపై పోరాటాలు చేస్తుంటే... అక్రమ గంజాయి కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అమరావతి రాజధానిలో పేదలకు ఇళ్లస్థలాల పేరుతో అమరావతిని మురికివాడలా మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అన్ని రంగాలలో సమన్వయంతో పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారు. నేడు ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు లేవు, యువత భవితను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. చివరకు రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా పోలీస్ వ్యవస్థను దిగజార్చారన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తూర్పు నియోజకవర్గ ఇంఛార్జి నసీర్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారపార్టీ నాయకులు అక్రమ గంజాయి కేసులలో, మట్కా, గుట్కా, హత్య కేసుల్లో అరెస్ట్ అవడం చూస్తుంటే రాష్ట్రంలో పరిస్థితులు ఎలావున్నాయో అర్థం అవుతుందన్నారు. నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ గద్దెనెక్కిన సీఎం జగన్ యువతని నట్టేట ముంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, దామచర్ల శ్రీనివాసరావు, రావిపాటి సాయికృష్ణ, వేములకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సత్వర న్యాయం చేయాలి

విశాలాంధ్ర-క్రోసూరు: అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతన్నలకు సత్వర సహాయాన్ని అందించాలని దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం రైతు సంఘ నాయకులు షేక్ పీరావలి అన్నారు. మండలంలోని దొడ్లేరు గ్రామంలో అత్యధికంగా మిరప, వరి పంటను సాగు చేశారని దీనిపై కొంతమంది వ్యవసాయ సంఘం అని చెప్పుకుంటూ సరైన పద్ధతి లేకుండా మోసం చేస్తున్నారని ప్రతి రైతు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమావేశంలో దస్తగిరి, యాకోబు, బోసబోయిన లక్ష్మి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న హిందూ ఫార్మసీ కళాశాలలో 'హిందూ ఫార్మసీ కళాశాల జాతీయ సేవా సంస్థ', 'ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ గుంటూరు బ్రాంచ్' సంయుక్తంగా గురువారం స్వచ్ఛంధ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 55మంది విద్యార్థినీ, విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని స్పష్టం చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.భాస్కరరావు మాట్లాడుతూ ప్రస్తుతం తలసీమియా వ్యాధి ఉన్న వారికి, రక్తహీనత ఉన్న వారికి అవసరమైన రక్త నిధులను సేకరించటానికి ఈ రక్తదాన శిబిరం ఎంతో దోహదపడుతోందన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులను చైర్మన్ రంగరాజు అభినందించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ ఎస్.మధు సూదనరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.సీతరామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి అధ్యాపకులు, ఎన్‌సీసీ ఏఎన్ఓ లెఫ్టినెంట్ సీహెచ్ అజిత్‌బాబు, రెడ్‌క్రాస్ సొసైటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జె.రఘు, ఫీల్డ్ ఆఫీసర్ షేక్.జానీ రసూల్ పాల్గొన్నారు.

గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి గిరిజన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గుంటూరు జిల్లా టీడీపీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఆరుగాలం శ్రమించి పండించిన పంట నేలపాలై రైతులు లబోదిబోమంటున్నా... ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లైనా లేకపోవడం బాధా కరమన్నారు. మిరప, మొక్కజొన్న, వరి, పసుపు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అయినా క్షేత్రస్థాయిలో ముఖ్యమంత్రి, మంత్రులు గాని రైతుల్ని కనీసం గిరిజన గ్రామాలకు వెళ్లి పరామర్శించిన దాఖలాలు లేకపోవడం దారుణమన్నారు.

నూతన సర్కిల్ స్టేషన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే 'అన్నా'

విశాలాంధ్ర-కంభం : కంభం చౌక్ సెంటర్ దగ్గర నూతనముగా నిర్మించిన సర్కిల్ స్టేషన్‌ను గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు గురువారం పరిశీలించారు. మరికొద్ది రోజుల్లో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నందున సర్కిల్ స్టేషన్‌ను ఎమ్మెల్యే అన్నా పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. సిఐ ఎం రాజేష్ కుమార్, ఎస్ఐ వి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు బుద్ధపూర్ణిమ వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి: బుద్ధ పూర్ణిమ వేడుకలను స్థానిక వి.టి. జె.ఎం,ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలోని మురుగుడు హనుమంతరావు కళా ప్రాంగణంలో శుక్రవారం సాయం త్రం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకుగాను అభ్యుదయ కవి గోలి మధు కన్వీనర్‌గా, అందె వెంకటేశ్వరరావు, రేకా స్వరాజ్యలక్ష్మిలను కో-కన్వీనర్లుగా నియమించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్నారు.